ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 15.04.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్ లో వక్ఫ్ సవరణ 2025 చట్టానికి వ్యతిరేకంగా జరిగిన హింసాకాండ విషయంలో జోక్యం చేసుకోవాలని – ఆ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ సి.వి. ఆనంద బోస్‌ను ఆ రాష్ట్ర బిజెపి నాయకులు కోరారు.
2. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం 75వ వజ్రోత్సవాలు ఈ రోజు ఘనంగా జరుగుతున్నాయి.
3. హిమాచల్ ప్రదేశ్ ఈరోజు 78వ రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్ లో  భాగంగా ఈరోజు  చండీగఢ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో తలపడుతుంది.

--------------------

**REV. BENGAL WAQF PROTEST**

పశ్చిమ బెంగాల్ లోని ముర్షిదాబాద్ లో వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా జరిగిన హింసాకాం విషయంలో జోక్యం చేసుకోవాలని బిజెపి - గవర్నర్ డాక్టర్ సి.వి. ఆనంద బోస్‌ను కోరింది. ఈ విషయంలో శశాంక్ శేఖర్ ఝా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందంతో కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు

జరపాలని కోరారు. ఇలా ఉండగా బి.ఎస్.ఎఫ్. ఏడీజీ రవి గాంధీ - నిన్న ముర్షిదాబాద్‌లోని సంషేర్‌గంజ్‌ను సందర్శించి, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హింసాకాండ ప్రభావిత ప్రాంతాల్లో శాంతిభద్రతలను కాపాడటానికి బి.ఎస్.ఎఫ్ పోలీసులు సంయుక్తంగా పనిచేస్తారని రవి గాంధీ తెలిపారు. గత వారం, సంషేర్‌గంజ్, సుతి, జాంగిపూర్, ముర్షిదాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా హింసాకాండ చోటుచేసుకుంది.

**NSD**

------------------------

**ఆకాశవాణి Hyderabad వజ్రోత్సవాలు**

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం వజ్రోత్సవాలు ఈ రోజు ఘనంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ సంస్థానంలో ప్రసారాలు అందించిన దక్కన్ రేడియో, 1950 లో ఇదే రోజు భారత ప్రభుత్వం అధీనంలోకి వచ్చి, ఆ తర్వాత ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంగా ప్రసారాలు కొనసాగించింది. గత ఏడున్నర దశాబ్దాలుగా తెలుగు, ఉర్దూ, కన్నడ, మరాఠీతో సహా 7 భాషల్లో పిల్లలు, పెద్దలు, మహిళలు, కార్మికులు, విద్యార్థులు, వయోజనులు.... ఇలా అన్ని వర్గాలకు రోజు దాదాపు 18 గంటల పాటు ప్రసారాలు అందిస్తోంది. తెలుగు రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణా ప్రాంత ప్రజలకు నిరంతరం సమాచార, విద్యా, వినోద కార్యక్రమాలను ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రసారం చేస్తోంది. ఇక్కడి నుంచి ప్రసారం అయ్యే తెలుగు, ఉర్దూ వార్తలకు, కరెంట్ ఎఫైర్స్, సమకాలీన, సామాజిక- ఆర్థిక అంశాలపై

విశ్లేషణలకు విశేష ప్రజాదరణ ఉంది. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా FM మాధ్యమంలో, నాలుగు లోకల్ రేడియో స్టేషన్లు, 10 ట్రాన్సిమీటర్ల సాయంతో సమాచార ప్రసారాలను ప్రజలకు చేరువ చేసింది. ప్రజా సేవా ప్రసారాలను మొబైల్ యాప్, సామాజిక మాధ్యమాలలో కూడా అందుబాటులో ఉంచింది. తెలుగు ఉర్దూ భాషల్లో ఎందరో సాహితీ, కళా రంగ ప్రముఖుల ప్రస్థానంలో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం తొలి మెట్టు అయింది. ఆకాశవాణి 75వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థ డైరెక్టర్ జనరల్ డా. ప్రగ్యా పాలివాల్ గౌర్ ఈ మధ్యాహ్నం ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో పైలాన్ ను వర్చువల్ గా ఆవిష్కరిస్తారు.

**MSL**

----------------------------

**DAY LOK BANDHU HOSPITAL FIRE**

ఉత్తరప్రదేశ్ లక్నోలోని లోక్ బంధు ఆసుపత్రిలో నిన్న రాత్రి జరిగిన అగ్నిప్రమాదం తర్వాత ఓపీడీ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. రోగులకు చికిత్స అందించడానికి ఓపీడీ వైద్యులు అందరూ అందుబాటులో ఉన్నారని ఆసుపత్రి డైరెక్టర్ సంగీత గుప్తా తెలిపారు.

**---------- బైట్ సంగీత గుప్తా ----------**

నిన్న రాత్రి ఆసుపత్రి రెండవ అంతస్తులో భారీ అగ్నిప్రమాదం సంభవించడంతో క్రిటికల్ కేర్‌లో ఉన్నవారితో సహా 200 మందికి పైగా రోగులను ఆసుపత్రి నుండి సురక్షితంగా తరలించారు. లోక్ బంధు ఆసుపత్రిలో మంటలు చెలరేగిన తర్వాత చాలా మంది రోగులను కేజీఎంయూ, బలరాంపూర్ ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రికి

తరలించినట్లు ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాధిత రోగులందరికీ సరైన వైద్య సహాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**NSD**

-----------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------

**HP - FOUNDATION DAY**

హిమాచల్ ప్రదేశ్ ఈరోజు 78వ రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది. ఏప్రిల్ 15, 1948న, 30 చిన్న, పెద్ద సంస్థానాలను విలీనం చేసి రాష్ట్రం ఏర్పడింది. అప్పటి నుండి, ఏప్రిల్ 15ని ప్రతి సంవత్సరం 'హిమాచల్ దినోత్సవం'గా పాటిస్తున్నారు. హిమాచల్ దివస్ సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం చంబా జిల్లాలోని మారుమూల గిరిజన పాంగి లోయ కిల్లార్‌లో ప్రధాన కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా రాష్ట్ర వారసత్వాన్ని తెలియజెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**NSD**

-----------------------

**AMIT SHAH: NEW CRIMINAL LAWS**

కొత్త నేర చట్టాలు 21 శతాబ్దపు అతి పెద్ద సంస్కరణలని, పౌరులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చేలా న్యాయ వ్యవస్థను శాస్త్రీయంగా తీర్చిదిద్దుతున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన అఖిలభారత ఫోరెన్సిక్ సైన్స్ సదస్సులో మాట్లాడిన మంత్రి, బాధితులకు సత్వర, సంతృప్త న్యాయం అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని దేశ న్యాయవ్యవస్థల పటిష్టం చేయడంలో ఫోరెన్సిక్ సైన్స్ కీలక పాత్ర వహిస్తుందని చెప్పారు.

**Byte అమిత్ షా**

**NSD**

------------------------

**PM - POILA BAISHAKH**

బెంగాలీ నూతన సంవత్సరమైన పొయిలా బైశాఖ్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందరికీ విజయం, మంచి ఆరోగ్యం, శ్రేయస్సు, ఆనందం కలగాలని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

------------------------

**IMD-WEATHER**

రాబోయే 2-3 రోజుల్లో రాజస్థాన్, గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాల్లో వేడిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ సూచించింది. ఈ నెల 16 నుండి 18 వరకు పంజాబ్, హర్యానా, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో కూడా ఇదే పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రేపు కేరళ, మహేలలో ఉక్కపోతతో

కూడిన వాతావరణం ఉంటుందని, అస్సాం, మేఘాలయతో పాటు వచ్చే రెండు రోజుల్లో ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది.

**NSD**

----------------------

**MORN. IPL CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్ లో భాగంగా ఈరోజు చండీగఢ్‌లోని మహారాజా యదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. రెండు జట్లు ప్రస్తుతం 6 పాయింట్లతో సమానంగా ఉన్నాయి.

కాగా గత రాత్రి లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ పై, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 167 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 19.3 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది.

**NSD**

---------------------

**HAJ**

తల్లిదండ్రులతో పాటు ప్రయాణించే మైనర్లకు వీసాల జారీని నిలిపివేయాలని సౌదీ అరేబియా తీసుకున్న నిర్ణయానికి ప్రతిస్పందనగా హజ్ 2025 కోసం 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల దరఖాస్తులను భారత హజ్

కమిటీ రద్దు చేసింది. ఈ నిర్ణయం భారతదేశం అంతటా దరఖాస్తులు రద్దు చేసిన మొత్తం 291 మంది పిల్లలపై ప్రభావం చూపుతుంది.

**DESK**

-------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

---------------

**TRIPTI** **DP-I**

**15.04.2025**

**REV. BENGAL WAQF PROTEST**

The BJP has urged the West Bengal Governor Dr C V Ananda Bose to intervene into the Murshidabad violence issue. A petition in this regard was also filed at the Supreme Court by Shashank Sekher Jha, requesting for a court monitored investigation incident by Special Investigation Team.

Meanwhile, ADG (Eastern Command) BSF, Ravi Gandhi visited Samsherganj of Murshidabad yesterday and held a review meeting with the State DGP Rajeev Kumar and ADG, South Bengal Supratim Sarkar. Senior police officers of various districts including Jangipur were also present in the meeting. ADG said, BSF and police would jointly work to maintain peace and order in the violence affected areas.

Our correspondent reports, large number of people from violence hit areas of Murshidabad have taken shelter in the relief camps at Baisnabnagar in Malda district. BJP state president Dr Sukanta Majumdar visited the people in the relief camps yesterday. He said BJP would appeal to the Calcutta High Court to extend BSF's presence in the violence affected areas.

Last week, Samsherganj, Suti, Jangipur and various areas of Murshidabad district witnessed violence during protests against the Waqf (Amendment) Act last week.

In a similar incidence in the state, Bhangar area of South 24 Parganas district witnessed violent protests against the Waqf (Amendment)

Act yesterday. Police personnel were attacked, vehicles were damaged and set on fire. Mob attacked nine policemen at Kashipur area and set on fire their bikes. Police have arrested eight persons in connection with this incident.

**KALYAN LAHA/KOLKATA/MAIL/1031**

**TRIPTI :: MADHVI DP-I 15.04.2025**

**DAY LOK BANDHU HOSPITAL FIRE**

In Uttar Pradesh, OPD services have resumed in Lucknow's Lok Bandhu Hospital after last night's fire incidence. Hospital Director Sangeeta Gupta informed that OPD services have been resumed and all OPD doctors are present to attend to the patients.

(S/B)

Over 200 patients, including those in the critical care, were safely shifted out of the hospital after a massive fire broke out on the second floor of the Hospital last night. Our correspondent reports, many patients were shifted to KGMU, Balrampur Hospital and Civil Hospital after the fire broke out in Lok Bandhu Hospital. Divisional Commissioner Roshan Jacob visited Balrampur Hospital in the early hours today and took stock of the condition of the patients. DM Visakh G. Iyer and DCP West, Vishwajeet Srivastava were also present with him.

Chief Minister Yogi Adityanath has instructed officials to ensure that all affected patients receive proper medical attention.

**OM AWASTHI/ LUCKNOW/ MAIL/1050**

**VISHNU DP-I 15.04.2025**

**PM - POILA BAISHAKH**

Prime Minister Narendra Modi extended his greetings on the occasion of Bengali New Year Poila Baishakh. In a social media post, the Prime Minister expressed hope that everyone's wishes would be fulfilled in the coming year. He also prayed for success, good health, prosperity, and happiness for all.

**<><><> SAKLEN/0906 HRS**

**VISHNU::DIVYA MP-I 15.04.2025**

**HP - FOUNDATION DAY**

Himachal Pradesh is celebrating its 78th Foundation Day today. On April 15, 1948, the state was formed by merging 30 small and large princely states. Since then, April 15 has been observed every year as 'Himachal Day'. This year, the state-level main event is being held at Killar, the headquarters of the remote and tribal Pangi Valley in Chamba district. The event will be presided over by the Chief Minister Sukhvinder Singh Sukhu. For the first time, the state-level Himachal Day celebration is taking place in Pangi Valley, generating great enthusiasm among the local residents. On this occasion, vibrant cultural programs showcasing the state's rich heritage will also be presented.

**<><><> RITESH KAPOOR/SHIMLA/MAIL/0546 HRS.**

**TRIPTI DP-I 15.04.2025**

**PM - HIMACHAL DIWAS**

Prime Minister Narendra Modi has extended his greetings to the citizens of Himachal Pradesh on the occasion of Himachal Diwas. In a social media post, Mr. Modi wrote that the state is renowned for its glorious culture and its people are known for their hard work, talent and valor. He also wished for the happiness, prosperity and health in the lives of all of its citizens on the special occasion.

**<><><>BHANU/1134 HRS**